# ఆక్ట్ ఫైబర్ నెట్ వారి స్కై ఫెస్ట్ సందడి



విలేకరుల సమావేశంలో పాల్గొన్న స్కై ఫెస్ట్ నిర్వహకులు

**మనతెలంగాణ/గచ్చిబౌలి :** ఆక్ట్ ఫైబర్ నెట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కై ఫెస్ట్-2015కి సందర్శకుల నుండి మంచి స్పందన లభిస్తుందని నిర్వహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గచ్చిబౌలి స్టేడియంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దినేష్ రామడుగు మాట్లాడుతూ ఐదు రోజుల ఈ స్కై ఫెస్ట్ కార్యక్రమానికి ప్రజాధరణ బాగా పెరిగిందని, ఇక్కడకి వస్తున్న వారందరు ఎంతో సందడిగా గడుపుతున్నారని తెలిపారు. ఫెస్ట్‌లో చివరి రోజయిన ఆదివారాన్ని సూపర్ సండేగా భావిస్తూ అన్ని రోజులలో ఉండే ప్రవేశ రుసుమును తగ్గించినట్లు తెలిపారు. అనంతరం సింగర్ స్మిత మాట్లాడుతూ తాను రూపొందించిన బాహు కిలికి ఆల్బమ్‌ను మొదటి సారిగా ప్రజల ముందు బిగ్ స్క్రీన్ పై ఆలపించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్‌పి పట్నాయక్ మ్యూజిక్ నైట్, ప్రిన్స్ మహేష్ బాబు నటించిన శ్రీమంతుడు చిత్ర ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రామోహన్‌రావు, రాణి రెడ్డి, రాఖీ కనకారియా తదితరులు పాల్గొన్నారు.